క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ

భువనగిరి : భువనగిరి పట్టణ సీఐగా సుధీర్ కృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల వరకు పట్టణ సీఐగా విధులు నిర్వహించిన సత్యనారాయణ భువనగిరి రూరల్ సీఐగా బదిలీపై వెళ్లారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

సంస్థాన్ నారాయణపురం: మండలానికి చెందిన పలువురు నాయకులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చల్లమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో సీనియర్ జర్నలిస్ట్ బద్దుల శ్రీధర్‌యాదవ్, సంగిశెట్టి ధనంజయ, చిలుకూరి రాజు,బడుగు శ్రవణ్‌కుమార్ ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఎన్నికల కోఆర్డీనేటర్ గూడూరు వెంకట్‌రెడ్డి, జక్కిడి చంద్రారెడ్డి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో..

తుర్కపల్లి: మండలంలోని గంధమల్ల గ్రామానికి చెందిన పాల ఉత్పత్తిదారుల సహకారం సంఘం చైర్మన్ సాగర్ల ఎల్లేశ్, సిరిగిరి కనకయ్య శుక్రవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గంధమల్ల సర్పంచ్ శాగర్ల వాణిపరమేశ్, ఉప సర్పంచ్ మాడిశెట్టి భాస్కర్, మాజీ సర్పంచ్ అనుముల వెంకట్‌రెడ్డి, వెంకటేశ్, అశోక్, సురేందర్, కిష్టయ్య, కనకయ్య, రవి, ఇస్తారి, మల్లేశ్, కలమ్మ పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ ఇవ్వాలని వినతి

భువనగిరి : ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం డీఈఓ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు యంఏ నర్సింహులు మాట్లాడుతూ.. ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలని, ఇప్పటికే కొన్ని జిల్లాల్లో అమలు చేస్తున్నాయన్నారు. మన జిల్లాలో కూడా పాఠశాలలకు ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి పోతంశెట్టి కరుణాకర్, భువనగిరి మల్లేష్, మడికొండ మల్లేష్,పాశం నవీన్, పత్తిపాటి ఆనంద్, మల్లేష్ జోగు సతీష్, నిమ్మల సురేష్ తదితరులు ఉన్నారు.

యాదగిరిగుట్ట: ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలని వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ యాదగిరిగుట్ట, జిల్లా ఫొటో జర్నలిస్టుల యూనియన్ నాయకులు శుక్రవారం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

పాల సంఘం చైర్మన్లు, డైరెక్టర్ల ఎన్నిక

భువనగిరి : మండలంలోని బస్వాపురం గ్రామ పాల సంఘం ఎన్నికలను శుక్రవారం నిర్వహించారు. చైర్మన్‌గా గ్రామానికి చెందిన కస్తూరి పాండు, డైరెక్టర్లుగా కస్తూరి పాండు, రాసాల సత్తారి ఎన్నికయ్యారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని శాలివాహన నగర్ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికలను శుక్రవారం నిర్వహించారు. చైర్మన్‌గా బైకని అశోక్, డైరెక్టర్లుగా జక్కల యాదయ్య, చిలువేరు సోమయ్య, జక్కల గంగరాజు, చిలువేరు అంజయ్య, వెంకటేశం, యాదయ్య, జంగయ్య, ఎర్రోళ్ల రాములు, కడారి సుశీలను ఎన్నుకున్నారు. ఎన్నికల ఆధికారిగా చిలువేరు అంజయ్య వ్యవహరించారు.

వలిగొండ : మండలంలోని మొగిలిపాక గ్రామ పాల ఉత్పతి దారుల సహకార సంఘం ఎన్నికలను శుక్రవారం నిర్వహించారు. చైర్మన్‌గా పబ్బు సతయ్యను, డైరెక్టర్లుగా గుండెపురి అంజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ముద్దసాని కిరణ్‌రెడ్డి, భీమనబోయిన భిక్షపతి, నరసింహ, భిక్షపతి, శంకరయ్య, సురేందర్ పాల్గొన్నారు. మండలంలోని పహిల్వాన్‌పురం పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం ఎన్నికలను శుక్రవారం నిర్వహించారు. చైర్మన్‌గా బుచ్చి రెడ్డి, డైరెక్టర్లుగా మహేష్,పల్లపు పద్మలను ఎన్నుకున్నారు.

రామన్నపేట : మండలంలోని సిరిపురం పాల సంఘం ఎన్నికలను శుక్రవారం నిర్వహించారు. చైర్మన్‌గా ఏళ్ల రాణిసంతోష్ రెడ్డి, నూతన డైరెక్టర్లుగా జెడిద నర్సింహ, బిట్ల సత్తిరెడ్డిలను ఎన్నుకున్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని సైదాపురం గ్రామ పాల సంఘం ఎన్నికలను శుక్రవారం నిర్వహించారు. చైర్మన్‌గా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్యను ఎన్నుకున్నారు. చొల్లేరు గ్రామంలో జరిగిన పాల సంఘం చైర్మన్‌గా గవ్వల సిద్దులు డైరెక్టర్‌లుగా మధు, సాయి ఎన్నికయ్యారు.

తుర్కపల్లి: మండలంలోని దత్తాయపల్లి పాల సంఘం ఎన్నికలను శుక్రవారం నిర్వహించారు. చైర్మన్‌గా జిల్లా కిషన్‌యాదవ్, నూతన డైరెక్టర్లుగా కొడారి రామస్వామి, ఎద్దు నర్సింహులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్, డైరెక్టర్లను కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేశ్‌గౌడ్, సభ్యులు సన్మానించారు.

నోట్ బుక్స్, బ్యాగుల పంపిణీ

అడ్డగూడూరు : మండల పరిధిలోని ధర్మారం, వెల్దేవి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం అన్నపూర్ణ ఫౌండేషన్ అధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బుర్ర అనిల్ కుమార్, మంటిపల్లి సతీష్, నిర్మల వెంకటేష్ నిర్మల సందీప్,రొడ్డ బిక్షం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మూద్ అలీ, దాచేపల్లి ప్రకాష్, కాసుల వెంకటేశం, కొసనం రాం రెడ్డి, గోశిక కర్ణాకర్, హరికృష్ణ పాల్గొన్నారు.

రోడ్లు ఇలా.. ప్రయాణించేదెలా..?

- కంకరతేలి గుంతలమయంగా మారిన గ్రామీణ రోడ్లు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- మరమ్మతులు చేపట్టాలని వేడుకోలు

రాజాపేట : మండలపరిధిలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. రోడ్లు గుంతలమయం కావడంతో పాటు ఎక్కడిక్కడ కంకర తేలి ప్రయాణానికి తీవ్ర అంతరాయం కలిగిస్తు న్నాయి. దీంతో ఈ రోడ్లపై ప్రయాణం చేయాలంటేనే ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రహదారుల మరమ్మ తుల గురించి ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో.. సంవత్సరాల తరబడి గతుకుల రోడ్లలో ప్రయాణం నరకయాతన తలపిస్తోందని ఆయా గ్రామ స్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదకరంగా రోడ్లు..

మండలంలోని పలుగ్రామాల రహదారులు అడుగు అడుగునా గుంతలమయమై ప్రయాణించాలంటే ప్రమాదకరంగా మారాయి. మండలంలోని దూది వెంకటాపురం నుంచి రఘునాథపురం గ్రామానికి రెండున్నర కిలోమీటర్ల మేర రోడ్డు పూర్తిగా దెబ్బతిని కంకరతేలి గుంతలమయంగా మారింది. అదేవిధంగా రఘునాథపురం నుంచి పొట్టిమర్రి వరకు రెండు కిలోమీటర్లు, చల్లూరు నుంచి బేగంపేట క్రాసింగ్ వరకు రెండు కిలోమీటర్లు, రాజాపేట నుంచి నమిల గ్రామం వరకు రెండు కిలోమీటర్లు, పాముకుంట నుంచి జాల వరకు రెండు కిలోమీటర్లు, రఘునాథపురం నుంచి సాదివెల్లి వరకు కిలోమీటర్‌న్నర, రఘునాథపురం నుంచి గొరాయపల్లి వరకు కిలోమీటర్నర ఉన్న రోడ్లు పూర్తిగా ధ్వంసమవడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తోందని వాపోతున్నారు. చీకటి పడిందంటే ఈ రోడ్డుపై ద్విచక్ర వాహనాలు, ఆటోల్లో ప్రయాణం చేసేవారు ఎక్కడ గోతిలో పడిపోతామోనని భయాందోళనకు గురౌతున్నారు. గ్రామాల్లో వెంచర్ల ఏర్పాటు కోసం మట్టిని తరలించేందుకు పరిమితికి మించి ఓవర్ లోడ్‌తో టిప్పర్లు నడవడంతోనే ఈ రోడ్లు ధ్వంసమయ్యాయని పలువురు ఆరోపిస్తున్నారు.



గుంతలమయంగా మారిన పొట్టిమర్రి నుంచి రఘునాథపురం వెళ్లే రోడ్డు

మట్టి రోడ్లే దిక్కు..

మండలంలోని పలు గ్రామాలకు ఇంకా మట్టిరోడ్లే దిక్కయ్యాయి. పుట్టగూడం గ్రామం నుంచి మల్లగూడెం వరకు రెండు కిలోమీటర్లు, మల్లగూడెం నుంచి కాశగూడెం వరకు రెండు కిలోమీటర్లు, పారుపల్లి నుంచి సోమారం వరకు రెండు కిలోమీటర్లు, బొందుగుల నుంచి పారుపల్లి క్రాసింగ్ వరకు ఉన్న మట్టి రోడ్లు పూర్తిగా గుంతలమయంగా మారి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం కావడంతో ఈ రోడ్లు పూర్తిగా చిత్తడిగామారుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్ల మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



రఘునాథపురం నుంచి పొట్టిమర్రికి వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలు ఏర్పడి ప్రయాణించలేక పోతున్నాం. రాత్రివేళలో అత్యవసర పరిస్థితిపై వేరే గ్రామానికి వెళ్లాలంటే ఏ ప్రమాదం జరుగుతుంతోనని భయమేస్తుంది. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నాం

– సకినాల గణేష్ రఘునాథపురం

మరమ్మతులు చేపట్టాలి



గ్రామీణ ప్రాంతాల్లో లింకు రోడ్లు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. ఆలాంటి లింకురోడ్లన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయి. భారీ వాహనాలు నడవడంతో కంకర తేలి గుంతలు ఏర్పడ్డాయి. వర్షాకాలం కావడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అధికారులు, స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నాం.

– చిమ్మి సత్యనారాయణ, దూదివెంకటాపురం

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని నీర్నెముల గ్రామంలో రూ. 50లక్షలు, లక్ష్మాపురంలో రూ. 20లక్షలు, కొత్తగూడెంలో రూ. 10లక్షల సీడీపీ నిధులతో నిర్మించ తలపెట్టిన సీసీరోడ్డు పనులతో పాటు రూ. 20లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, రైతు సమన్వయసమితి అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్ సర్పంచ్‌లు ముత్యాల సుజాత, ఉప్పు ప్రకాష్, ఎతలు గాలయ్య, ప్రశాంత్‌రెడ్డి, మాజీఎంపీపీ నీల దయాకర్ బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, కార్యదర్శి పోచబోయిన మల్లేశం, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య, ఉపసర్పంచ్‌లు చల్ల అనిత, ఆంజనేయులు, మహేష్ వెంకటేశం, రమేష్, సతీష్, వెంకన్న, బద్దం శ్రీను, రాం శివకుమార్, నరేందర్, శ్రీధర్ పాల్గొన్నారు.



నీర్నెములలో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

అధికారుల పనితీరుపై ఆగ్రహం

బీబీనగర్: అధికారుల పనితీరుపై మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ సుధాకర్‌గౌడ్ అధ్యక్షతన మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేయిచడంలో పంచాయతీరాజ్ శాఖ ఏఈ నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు సర్పంచ్‌లు సభ దృష్టికి తీసుకొచ్చారు. ట్రాన్స్‌కో అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని కనీసం జనరల్ బాడీ సమావేశానికి హాజరుకావడం లేదని సమస్యలు ఎవరికీ చెప్పాలంటూ సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభకు గైర్హాజరవుతున్న అధికారులపై కలెక్టర్‌కు పిర్యాదు చేయనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ శ్రీవాణి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో ఎంపీపీ, ఎంపీడీఓ, తహసీల్దార్

మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

భూదాన్‌పోచంపల్లి: పోచంపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని 4వ వార్డులో ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం 6వ వార్డు రాంనగర్, 11వ వార్డు కేకేవీధి, 12వ వార్డు భావనారుషిపేటలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని అన్నివార్డుల్లో వందశాతం సీసీరోడ్లు, అంతర్గత డ్రెయినేజీలు నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, కర్నాటి రవీందర్, గుండు మధు, కుడికాల అఖిలబలరాం, దేవరాయ కుమార్, టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేశం పాల్గొన్నారు.



డ్రెయినేజీ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మోత్కూరు : ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

రాజాపేట : కేంద్ర పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం పాల సంఘం చైర్మన్‌గా ఎన్నికైన గాండ్ల నర్సింగరావును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఎంపీటీసీ రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ గౌడ్, నాయకులు బాలయ్య, సిద్దేశ్వర్, వినోద్, మధు, శ్రీనునాయక్, గణేష్ నాయక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని 7, 8 బూత్‌లలో శుక్రవారం బీజేపీ ఇంటింటికీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బోనం రాంరెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ కె.నాగార్జున్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, బయ్యని రాజు, సజ్జనం మనోహర్, మరాటి అంజయ్య, మధు, బాలనర్సయ్య పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని నాగారంలో గ్రామంలో శుక్రవారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఏలే చంద్ర శేఖర్, లింగ స్వామి, నాగెల్లి సుధాకర్, పొలు నాగయ్య, నాగరాజు, సత్తయ్య, కమతాల అశోక్ రెడ్డి, రాచకొండ కృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని అల్లందేవిచెర్వు, సర్వేల్ గ్రామంలో శుక్రవారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరి వీరారెడ్డి, బీజేవైఎం జిల్లా ఆధికార ప్రతినిధి సుర్వి రాజు, శివశంకర్, లింగస్వామి, కృష్ణ, జంగయ్య, రవి, వెంకటేష్, శేఖర్, మహేష్, నాగరాజు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ అన్నారు.మండలంలోని మర్యాల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఇంటింటికీ బిజెపి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు రాజు గౌడ్, తూంకుంట గణేష్, చీర గణేష్, ముత్యాల హన్మంత రెడ్డి, నరేష్, చీరాల విక్రాంత్ రెడ్డి, ముత్యాల సురేందర్ రెడ్డి, రాజనారాయణ రెడ్డి, ఠాకూర్ రంజిత్ సింగ్, నాగిరెడ్డి సుభాష్ రెడ్డి, డాక్టర్ పాండు, దేవ్ సింగ్ పాల్గొన్నారు.

గ్రూప్-4 పరీక్ష కేంద్రాల పరిశీలన

భూదాన్‌పోచంపల్లి : పట్టణ పరిధిలోని మోడల్ స్కూల్, దేశ్‌ముఖిలోని సెయింట్‌మేరీస్, విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్ 4 పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం తహసీల్దార్ వీరాభాయి పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు.

చౌటుప్పల్ : మండలంలో ఏర్పాటు చేసిన గ్రూప్-4 పరీక్ష కేంద్రాలను శుక్రవారం ఆర్డీఓ కంచర్ల వెంకట ఉపేందర్‌రెడ్డి, తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డిలు పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రూపు-4 పరీక్ష కేంద్రంలో అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. పరీక్ష కేంద్రం 100 మీటర్ల దూరంలో 144 సెక్షన్ విధించినట్లు ఎస్‌ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాజాపేట : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రూప్-4 పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం తహసీల్దార్ రవికుమార్ పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, ఇన్విజిలెటర్లు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ప్రనిపాల్ నర్సింహ చారి ఉన్నారు.



చౌటుప్పల్ : పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన గ్రూప్-4 పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం ఎస్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి తనిఖీ చేశారు. ఆయన వెంట మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శోభరాణి, కానిస్టేబుల్ జనార్దన్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

రామన్నపేట : మండలంలోని రామన్నపేట ప్రభుత్వ డిగ్రీకళాశాల, శ్రీహిందూ డిగ్రీకళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్-4పరీక్ష కేంద్రాలను శుక్రవారం తహసీల్దార్ అశోక్‌రెడ్డి పరిశీలించారు.

మధ్యాహ్న భోజన బిల్లులు చెల్లించాలి

భూదాన్‌పోచంపల్లి : మధ్యాహ్న భోజన బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ వీరాబాయికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, అంజమ్మ, వెంకటమ్మ, సరస్వతీ, కవిత, సాలమ్మ, యాదమ్మ, లక్ష్మిభాయి, బొందమ్మ, శివమ్మ, సరోజన పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని మోడల్‌స్కూల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భార్గవ్, నవీన్, సందీప్, శ్రావణ్, దిలీప్, సాయి, భాస్కర్, రాము ఉన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో..

వలిగొండ : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో శుక్రవారం మండలకేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంఈఓ శ్రీధర్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వేముల నాగరాజు, వంశీవర్ధన్, నరేందర్, శివ, సుదర్శన్, సంజయ్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

ఆలేరు రూరల్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత అన్నారు. జిల్లాస్థాయి బాలికల ఫుట్‌బాల్ ఎంపిక పోటీలు శుక్రవారం ఆలేరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ బొమ్మపాల గిరిబాబు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు పూల నగయ్య, పీఈటీ మధుసూధన్, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మాధవి, కుండె సంపత్, వెంకటేష్, జెడ్పీటీసీ వెంకట్‌రెడ్డి, మల్లేషం పాల్గొన్నారు.

నిర్మాణ పనులు నిలిపివేయాలి

చౌటుప్పల్ : స్థానిక ఆర్టీసీ బస్‌స్టేషన్ ప్రహరీ నిర్మాణ పనులను నిలిపివేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీఓ కంచర్ల వెంకట ఉపేందర్‌రెడ్డితో పాటు పలువురు అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్, మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, నర్సింహ గౌడ్, రాంచంద్రం, శ్రీహరి, ఖయ్యూం, నర్సింహ, రఘుపతి పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనుల అడ్డగింత

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీలో అధికార పార్టీ సంబంధించిన నాయకులు అవసరం లేని చోట్ల సీసీరోడ్లు, డ్రెయినేజీ నిర్మిస్తున్నారని ఆరోపిస్తూ శుక్రవారం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో 28వ వార్డులో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు అడ్డుకుని నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకటేశం, నర్సింహ పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులపై ప్రజావేదిక



మాట్లాడుతున్న డీఆర్‌డీఓ నాగిరెడ్డి

ఆలేరురూరల్ : మండలంలో ఉపాధి హామీ పనులపై ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం డీఆర్‌డీఓ నాగిరెడ్డి సమక్షంలో ప్రజావేదిక నిర్వహించారు. స్పెషల్ కమిషనర్ ఆర్డీ ప్రదీప్ గుప్త, ఎస్‌ఎస్‌ఏఏ ఆర్డీ ఆర్.వి సుబ్రహ్మణ్యం హాజరై సోషల్ ఆడిట్ వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుడుదుల నగేష్, ఏపీడీ శ్యామల, ఏపీఏ చండిరాణి, శ్రీరాములు, అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ ఆర్యవర్ధన్, సంపత్, రవికుమార్, ఏపీఓ వెంకటకిషన్ పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్పోరేషన్ అండ్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయూస్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ నర్సింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాధవరెడ్డి, లింగయ్య, నరేశ్, రాములు, శారద, హరికృష్ణ, గిరి, సత్తయ్య, కిష్టయ్య, శేఖర్ పాల్గొన్నారు.

వరినాట్లు వేసిన ఎమ్మెల్యే చిరుమర్తి



నీర్నెములలో వరినాటు వేస్తున్న ఎమ్మెల్యే

రామన్నపేట : నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శుక్రవారం మహిళలతో కలిసి వ్యవసాయ పనులు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నీర్నెముల, లక్ష్మాపురం, కొత్తగూడెం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు వెళ్తుండగా నీర్నెముల గ్రామశివారులో బత్తుల లక్ష్మమ్మకు చెందిన పొలంలో మహిళలు వరినారు తీస్తుండడం గమనించి తన కాన్వాయ్‌ను ఆపి వారి వద్దకు వెళ్లి ముచ్చటించారు. అనంతరం వారితో కలిసి కొద్దిసేపు నారు తీశారు. నారు కట్టలు(లుంగలను) పట్టుకెళ్లి పొలంలో పంచారు. మహిళలతో కలిసి నాట్లు వేశారు.

ప్రైవేటు పాఠశాలల తనిఖీ

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని జెఎంజె స్కూల్, ఎవరెస్టు స్కూల్, పాఠశాలలను శుక్రవారం మండల నోడల్ అధికారి రవీందర్ నాయక్ తనిఖీ చేశారు. ఫైర్ సేఫ్టీ, స్టోర్ నిర్వహణ, ఫీజ్ స్ట్రక్చర్ టీచర్ డీటేయిల్స్ పరిశీలించారు. నోట్ బుక్స్, యూనిఫామ్ పేరుతో డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలోని శ్రీసాయి సంతోష్, మాంటోస్సరి, కిడ్స్ కింగ్ డమ్ ప్రైవేట్ పాఠశాలలను శుక్రవారం మండల నోడల్ అధికారి యాదగిరి తనఖీ చేశారు. పాఠశాలల ఫీజలకు సంబంధించిన వివరాలను నోటీసు బోర్డుపై ఉంచాలని సూచించారు. అనంతరం పాఠశాలల నిర్వహణ రికార్డులను పరిశీలించారు.

మోత్కూరు : మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్, సెయింట్ ఆన్స్ పాఠశాలలను శుక్రవారం మండల నోడల్ అధికారి మన్నె అగ్గిరాములు తనిఖీ చేశారు. పాఠశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో పుస్తకాలు, ఇతర స్టేషనరీ విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఫీజుల వివరాలను నోటీస్ బోర్డుపై ప్రదర్శించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాలల కరస్పాండెంట్‌లు మరియన్న, విజయ, ఒ.సత్యనాథ్, సీఆర్‌పీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



బీబీనగర్ : శ్రీ సాయి సంతోష్ పాఠశాలలో ఫీజుల బోర్డును పరిశీలిస్తున్న యాదగిరి

జిల్లా కమిటీ ఎన్నిక

భువనగిరిటౌన్ : జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా కమిటీ ఎన్నికలను శుక్రవారం మత్స్యశాఖ అధికారి శ్రీ రాజారాం ఆధ్వర్యంలో నిర్వహించారు. చౌటుప్పల్ మండలానికి లక్కారం గ్రామ మత్స్య పారిశ్రామిక సంఘం సొసైటీ అధ్యక్షుడు పాశం సంజయ్ బాబును జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా చెక్క వెంకటేశం, కృష్ణ, సతీష్, కుమార్, గణేష్, జాన్సి, శంకరయ్య, నరసింహులు, రవిశంకర్ ఎన్నికయ్యారు.

అట్రాసిటీ కేసులో జరిమానా

రాజాపేట : ఎస్సీ ఎస్టీ కేసులో కోర్టు శుక్రవారం ఐదుగురికి జరిమానా విధించినట్లు ఎస్‌ఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని బసంతపురం గ్రామానికి చెందిన మెండు ప్రభాకర్‌రెడ్డి, చంద్రారెడ్డి, అంజిరెడ్డి, జనగామ జిల్లా కేంద్రానికి చెందిన ఉప్పల్‌రెడ్డి, చిర్ర శివకుమార్‌రెడ్డి బసంతపురం గ్రామానికి చెందిన నరేష్‌ను దూశించారని 2017లో అప్పటి ఏసీపీ సాదు మోహన్‌రెడ్డి కేసు నమోదు చేశారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన తరువాత నల్లగొండ ఎస్సీ ఎస్టీ కోర్టు స్పెషల్ సెషన్ జడ్జి తిరుపతి పై ఐదుగురికి ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున జరిమానా విధించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

సంక్షిప్త సమాచారం

కాంగ్రెస్ సోషల్ మీడియా మండల ఇన్‌చార్జ్‌గా శంకర్

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల ఇన్‌చార్జ్‌గా మండలంలోని దేశ్‌ముఖి గ్రామానికి చెందిన కన్నెమోని శంకర్‌ను నియమిస్తూ శుక్రవారం డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

పొగ తాగడం ఆరోగ్యానికి హానికరం

భువనగిరి : పొగ తాగడం ఆరోగ్యానికి హానికరమని ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు లావణ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని కృషి ఐటీఐ కళాశాలలో ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో పొగ తాగడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జంపాల అంజయ్య, అవుల వినోద్, కల్పన పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మించాలని వినతి

మోటకొండూర్: మండల పరిధిలోని మేడికుంటపల్లి చెరువు అలుగు ప్రాంతంలో కల్వర్టు నిర్మాణం చేపట్టాలని కోరుతూ పీఏసీఎస్ వైస్ చైర్మెన్ ఎగ్గిడి బాలయ్య శుక్రవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట కొంతం అంజిరెడ్డి, పైళ్ల పద్మారెడ్డి, పన్నాల సాయిరెడ్డి, పన్నాల రాంరెడ్డి, పైళ్ల రాంచంద్రారెడ్డి, నారసింహ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్‌పాస్‌లు అందజేత

రామన్నపేట : మండలంలోని వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివేందుకు ఇతర గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు శుక్రవారం పాఠశాల పూర్వ విద్యార్థి కాసర్ల సత్యవర్ధన్‌రెడ్డి సహకారంతో ఉచిత బస్‌పాస్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సత్తిరెడ్డి, ఆర్టీసీ అధికారి కె.క్రిష్టారెడ్డి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని భట్టుగూడెం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు మాజీ ఎంపీటీసీ వెంకటేష్ తన సొంత డబ్బులతో శుక్రవారం ఉచిత బస్‌పాస్‌లను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్‌రెడ్డి, నర్సింహ, మహార్షి పాల్గొన్నారు.

పౌరహక్కుల దినోత్సవం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని 6వ వార్డు పరిధిలో ఇందిరానగర్ కాలనీలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవాన్ని గిర్దావర్ దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాసరి తిరుమలేష్, వార్డు కౌన్సిలర్ వనం స్వామి, వార్డెన్ ప్రసన్న, ఏఎస్‌ఐ పి.కరుణాకర్, హెడ్ కానిస్టేబుల్ శ్రీశైలం, నర్సింహ, సాయిలు, సోమయ్య, భిక్షం పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మల్యాల గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి విశ్వనాథం, ఎంఆర్‌ఐ వెంకట్ రెడ్డి, ఎస్‌ఐ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్, మల్లేష్, రాధిక రాజు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెళ్ల గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్, వైస్ ఎంపీపీ పద్మ, యాదగిరి, సునిత ఉన్నారు.

విచారణ చేపట్టాలని వినతి

చౌటుప్పల్ : గ్యాస్ పైప్‌లైన్ తవ్వకాల పనుల అనుమతుల్లో అవినీతి జరిగిందని విచారణ చేపట్టాలని కోరుతూ పలువురు బీజేపీ కౌన్సిలర్లు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ సోలిపురం భాస్కర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో శ్రీధర్ బాబు, సైదులుగౌడ్, మంజుల, సందగళ్ల విజయ, శైలజ, విజయలక్ష్మి, ఉబ్బు వరమ్మ పాల్గొన్నారు.